Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
చిత్తూరు
CHITTOOR
ఆదివారం, 20 ఆగస్టు 2017

**20 August, 2017**

పంచాయతీరాజ్ సంస్థలు ప్రగతి సాధిస్తేనే దేశ పురోభివృద్ధి

• ఎంఎం గోయల్

2లో



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంఎం గోయల్

# పంచాయతీరాజ్ సంస్థలు ప్రగతి సాధిస్తేనే దేశ పురోభివృద్ధి

**తిరుపతి, ఆగస్టు 19 (కెఎన్ఎన్ బ్యూరో)**

రాయలసీమ గుండెకాయలాంటి పంచాయితీరాజ్ సంస్థలు ఆర్థిక ప్రగతి సాధించినపుడే భారతదేశం త్వరితగతిన పురోభివృద్ధి పథంలో పయనిస్తుందని రాజీవ్‌గాంధీ జాతీయ యువత పురోభివృద్ధి సంస్థ సంచాలకుడు ఆచార్య మదన్ మోహన్ గోయల్ పేర్కొన్నారు. భారత గ్రామీణ అధ్యయనం, పరిశోధనల అకాడమీ(అగ్రశ్రీ) ఆధ్వర్యంలో 25 సంవత్సరాల అనంతరం పంచాయితీరాజ్ సంస్థల సంస్కరణలు 73వ రాజ్యాంగ సవరణ చట్టం ముందున్న సవాళ్ల అంశంపై నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య గోయల్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టి విధానం అమలు నేపథ్యంలో పంచాయితీరాజ్ సంస్థల ఆర్థిక వనరుల కేటాయింపు అధికతర ప్రాధాన్యత సంతరించుకున్నదని. గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు వివిధ స్థాయిలో ఎంపికైన ప్రజా ప్రతినిధులు సమర్థ నాయకత్వం. జవాబుదారీతనం, పారదర్శకత వంటి అంశాల్లో నైపుణ్యం సంపాదించుకున్నప్పుడే సుపరిపాలన లభ్యమవుతుందని స్పష్టం చేశారు. సాంఘిక , ఆర్థిక పరిపక్వత సంస్థ బెంగుళూరు ఆచార్యులు రాజశేఖర్ అధ్యక్షత వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సోలిపేట రామచంద్రారెడ్డి, ఆచార్య శివన్న, అగ్రశ్రీ వ్యవస్థాపకులు డాక్టర్ సుందర్‌రామ్, భారతి సుందర్‌లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన 3 సాంకేతిక సమావేశాల్లో వివిధ అంశాలపై ఆచార్య దేవేంద్రబాబు, ఆచార్య రంజిత్‌సింగ్ సోధి, ఆచార్య గిరీశన్, ఆచార్య రంగారెడ్డి, ఆచార్య హిమాచలం, ఆచార్య హిరణ్యాలేష్, డాక్టర్ కులకర్ణి, ఆచార్య నారాయణ, డాక్టర్ మంజుల తదితరులు పత్ర సమర్పణ చేశారు.